క్లుప్తంగా

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



ఎమ్మిగనూరులో కబడ్డీ విజేతలతో ఎంఈఓ, అధ్యాపకులు

ఎమ్మిగనూరుటౌన్: విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ-2 మధుసుదన్‌రాజు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల బాలికలకు గత రెండు రోజులుగా ఆర్‌పీఎస్‌ఎఫ్, ఆర్ యూఎస్‌ఎఫ్‌లు సంయుక్తంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో స్థానిక వైష్ణవి జూనియర్ కళాశాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు 30 పాయింట్ల తేడాతో గెలుపొందారు. విద్యార్థినులు తమలోని ప్రతిభను చాటుకునేందుకు క్రీడల్లో పాల్గొనాలని ఎంఈఓ సూచించారు. కళాశాల అధ్యాపకులు, పీఈటీ షాషా, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



బాధితులకు సరుకులను అందజేస్తున్న కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు

దేవనకొండ: గత సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధమై నిరాశ్రయులైన ఎద్దు రామాంజనేయులు కుటుంబానికి దేవనకొండ వైఎస్సార్‌సీపీ నాయకుడు కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు రూ.10 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను బుధవారం అందజేశారు. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకోవాలనే లక్ష్యంతో సీఎం జగనన్న చూపిన మార్గంలోనే తనవంతుగా సాయం చేసినట్లు తెలిపారు. పీఏసీసీ సిబ్బంది, కరివేముల ఎల్‌కే శీను, మండల నాయకులు ఉన్నారు.

పేదల అభ్యున్నతికి ఆర్డీటీ సహకారం



విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

హాలహర్వి: ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ అనంతపురం రీజనల్ డైరెక్టర్ రామేశ్వరి కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గూళ్యం జెడ్పీహెచ్‌ఎస్‌లో 50 సైకిళ్లను 30 మంది బాలురకు, 20 మంది బాలికలకు పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతాలైన అమృతాపురం, సిద్ధాపురం, జె.హొసళ్లి గ్రామాల నుంచి గూళ్యం పాఠశాలకు వస్తున్న పిల్లలకు రూ.3,75,000 ఖర్చుతో సైకిళ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. సైకిళ్ల పంపిణీపై విద్యా ర్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలూరు ఏరియా ఏటీఎల్ హనుమంతప్ప, హెచ్‌ఎం గోపి, ఉపాధ్యాయులు, సీఎంసీ చైర్మన్ ఎస్.లింగప్ప, కె.శేఖన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి



విద్యార్థినికి పురస్కారం అందిస్తున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస్‌కుమార్

ఆలూరు రూరల్: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని కర్నూలు జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కుమార్ సూచించారు. ఈ నెల 25, 26 తేదీల్లో విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ గౌరవ దివస్ ఉత్సవాల్లో ఆలూరు గిరిజన సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు చెందిన గౌరీబాయ్ బంజారా నృత్యంలో ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా బుధవారం ఆ పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ విద్యార్థినికి పురస్కారం అందించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర అంశాల్లో రాణించాలన్నారు. ప్రిన్సిపాల్ షాహినూర్, హెచ్‌ఎం జమ్మన్న, వైస్ ప్రిన్సిపాల్ రంగబాబు, సిబ్బంది ఉన్నారు.

రైతులను ఆదుకోవాలి

దేవనకొండ: దేవనకొండను కరువు మండలంగా ప్రకటించినప్పటికీ సహాయక చర్యలు చేపట్టకపోవడంపై సీపీఐ నాయకులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి నరసారావు, సి.కృష్ణ మాట్లాడుతూ పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలుద్దాం

నందవరం: అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ దశరథ రామయ్య, గ్రామ సర్పంచ్ మద్దీశ్వరి అధ్యక్షతన గ్రామ సచివాలయం -1లో ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ర్యాలీగా వెళ్లి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం-1 పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.32.65 కోట్లు అందించినట్లు వివరించారు. గ్రామంలో రూ.53 లక్షలను తాగునీటి పైపులైన్ కోసం మంజూరు చేశామన్నారు. రైతుల సంక్షేమ కోసం ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, నాయకులు షేక్ సాహెబ్, సుశీలమ్మ, చాంద్‌బాషా, విరుపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: పేద బడుగు బలహీన వర్గాలకు ప్రస్తుతం మంజూరవుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని 3వ వార్డు సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును జేసీఎస్ పట్టణ కన్వీనర్ షబ్బీర్‌అహమ్మద్‌తో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి మళ్లీ వైఎస్సార్‌సీపీకే మద్దతు ఇచ్చేలా కృషి చేయాలన్నారు. పార్టీ పట్టణ అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు శివప్రసాద్, అమాన్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి: మండల పరిధిలోని కోయిలకొండ గ్రామ సచివాలయంలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మాధవరావు, ఎంపీటీసీ కృష్ణయ్య సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. గత నాలుగున్నరేళ్లలో గ్రామంలో రూ.19 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. నాయకులు తలారి శంకరయ్య, గోవిందురాజులు, బాలమద్ది, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: మండల పరిధిలోని మారెల్ల గ్రామ సచివాలయం వద్ద ఈఓపీఆర్డీ తిరుపాల్ సంక్షేమ పథకాల వివరాల బోర్డును ప్రదర్శించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి అంకాలప్ప, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని చిన్నహుల్తి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగడు, సర్పంచు కేశవరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. చిన్నహుల్తి, పెద్దహుల్తి గ్రామ పంచాయతీల పరిధిలో నాలుగున్నరేళ్లలో వివిధ పథకాల ద్వారా రూ.31 కోట్లు అందించినట్లు వివరించారు ఎంపీడీఓ కవిత, సర్పంచు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి: మండలంలోని డీ.కోటకొండ గ్రామ సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఈఓఆర్డీ సూర్య నరసింహారెడ్డి ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌బాబు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం పరిధిలో వివిధ పథకాల ద్వారా రూ.6.50 కోట్లు లబ్ధిదారులకు అందించామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రంగన్న, ఉసేని, అధికారులు పాల్గొన్నారు.



కనకవీడు సచివాలయం-1లో సంక్షేమ పథకాల డాష్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

హాలహర్వి: చింతకుంట గ్రామ సచివాలయం-2 పరిధిలోని శిరిగాపురం గ్రామంలో జెడ్పీటీసీ లింగప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భీమప్పచౌదరి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామంలో వివిధ పథకాల ద్వారా రూ.17,19,48,769 అందించినట్లు వివరించారు. ఎంపీటీసీ నాగరాజు, ఈఓపీఆర్‌డీ మల్లికార్జున, మండల సచివాలయ కన్వీనర్ రంజిత్, చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

దేవనకొండ: మండలంలోని ఐరన్‌బండ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జెడ్పీటీసీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మండల జేసీఎస్ కన్వీనర్ రాజారెడ్డి, నాయకులు లుముంబా, ఎంపీడీఓ గౌరీదేవి, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: మండల పరిధిలోని బైలుప్పల గ్రామ సచివాలయంలో జేసీఎస్ మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి, సర్పంచ్ బజారి పార్టీ శ్రేణులతో కలిసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. పంచాయతీ కార్యదర్శి రఫీక్, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



ఐరన్‌బండలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న కప్పట్రాళ్ల మల్లికార్జున, నాయకులు



మారెల్లలో సంక్షేమ లబ్ధి బోర్డును ప్రదర్శిస్తున్న ఈఓపీఆర్డీ తిరుపాల్



చిన్నహుల్తిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కోయిలకొండలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎమ్మిగనూరు 3వ వార్డులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్



శిరిగాపురంలో ప్రగతి బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ లింగప్ప, వైఎస్సార్సీపీ నాయకులు



బైలుప్పలలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు



డీకోటకొండలో ప్రగతి బోర్డును అవిష్కరిస్తున్న ఈఓఆర్‌డీ సూర్య నరసింహారెడ్డి

● చేసిన మంచే గెలిపిస్తుంది



మార్లమడికిలో మహిళకు కరపత్రాన్ని ఇస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

హొళగుంద: ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న ప్రజలకు చేసిన మంచితోనే నేడు ధైర్యంగా జనాల్లోకి వెళుతున్నామని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. ఆయన బుధవారం యువ నాయకుడు గుమ్మనూరు మహేంద్రతో కలిసి మార్లమడికి గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. సంక్షేమ క్యాలెండర్లు, రిసిప్ట్‌లను అందజేశారు. గ్రామంలో వివిధ పథకాల ద్వారా రూ.20 కోట్లు అందించినట్లు వివరించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్న మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. సీఎం జగనన్న చేసిన మంచి మరోసారి అఖండ విజయం అందిస్తుందని దీమా వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు రమేశ్, మోహన్‌రాజు, బీరప్ప, కోగిలతోట శేషప్ప, ఈశా, షఫివుల్లా, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



నాగలదిన్నెలో గ్రామ సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి

నందవరం: గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ బోయ లక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల జీవితాల్లో వెలుగు నింపారని పేర్కొన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో ప్రజల చెంతకే సేవలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. అవినీతి రహిత పాలన అందిస్తున్న సీఎం జగనన్నకు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత రెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, గ్రామ నాయకులు రాజేష్ శెట్టి, నాగప్ప, కో-ఆప్షన్ మెంబర్ షేక్ అహమ్మద్, ఎంపీటీసీలు అతావుల్లా, బుగుడి ఎల్లమ్మ, పీఆర్ డీఈఈ చంద్రశేఖర్, ఎంపీడీఓ దశరథ రామయ్య, ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, పీఆర్ ఏఈ జయన్న, పంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

గోనెగండ్ల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పెద్ద రంగస్వామి స్మారక 70వ సీనియర్ మహిళా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలను ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు క్రీడల్లో ఉన్నతంగా రాణించాలన్నారు. కబడ్డీ పోటీల నిర్వాహకులను అభినందించారు. క్రీడాకారులు గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని స్నేహభావంతో రాణించాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఎంపీపీ టీ.నసురుద్దీన్, తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్‌బీ మన్సూర్, భాస్కర్ రెడ్డి, బందెనవాజ్, ఏపీ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్, సీఎం కప్ స్టేట్ కో-ఆర్డినేటర్ ఏపీ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుబేర్ నాయుడు, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతి లాభదాయకం

ఆలూరు: పత్తి సాగులో అధిక సాంద్రత పద్ధతి అనుసరిస్తే లాభదాయకంగా ఉంటుందని కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి శాస్త్రవేత్త రమేష్‌నాయక్ రైతులకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఏఓ వెంకటేష్ గౌడు సమక్షంలో వివిధ గ్రామాల రైతులకు పత్తిలో లాభదాయక సాగు విధానాలపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై దృష్టి సారించాలన్నారు. తగిన మోతాదులో సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ఏడీఏ సునీత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎమ్మిగనూరు 18వ వార్డులో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎర్రకోట జగన్

ఎమ్మిగనూరుటౌన్: ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం పట్టణంలోని 18, 19వ వార్డుల పరిధిలో ఇన్‌చార్జ్ సోమేష్, కౌన్సిలర్ పూజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు పరిధిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్లు ఇచ్చి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లోనూ అండగా నిలవాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి రియాజ్‌అహమ్మద్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ బంగి శ్రీరాం, మున్సిపల్ కౌన్సిలర్లు ఇషాక్, అమాన్, కేశవరెడ్డి, వాహిద్, కో-ఆప్షన్‌మెంబర్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన క్రీడా సామగ్రి

కృష్ణగిరి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తోందని, ఇందుకు సంబంధించి మండలానికి క్రీడా సామగ్రి వచ్చినట్లు ఈఓఆర్డీ మురళీమోహన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం నుంచి వచ్చిన క్రీడా సామగ్రిని స్థానిక కార్యాలయంలో ఆయన భద్రపరిచారు. డిసెంబర్ 15 నుంచి 20వ తేదీ వరకు గ్రామ సచివాలయాల పరిధిలో ఐదు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడల నిర్వహణకు సామగ్రి వచ్చిందన్నారు. వీటిని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారితో పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారితో మండల స్థాయిలో డిసెంబర్ 21 నుంచి జనవరి 4 వరకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సూపరింటెండెంట్ రామస్వామి పాల్గొన్నారు.

సాగుదారులకే 'హక్కు'

తుగ్గలి: రైతు ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఏళ్ల తరబడి ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు మేలు చేసే దిశగా అడుగులు వేసింది. సాగు చేస్తున్న భూమికి సంబంధించి రైతులకు భూ పంపిణీ ద్వారా సాగు హక్కు కల్పించి శాశ్వత లబ్ధి చేకూరుస్తోంది. మండల పరిధిలో అర్హులైన 161 మంది రైతులు 201.63 ఎకరాలు సాగు చేస్తున్నట్లు గుర్తించి భూ హక్కు పత్రాలు సిద్ధం చేశారు. తుగ్గలిలో అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూ హక్కు పత్రాలను గురువారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రవి తెలిపారు. లబ్ధిదారులు హాజరై భూ హక్కు పత్రాలు పొందాలని సూచించారు.

ఓటరు జాబితా సవరణలో అలసత్వం తగదు

కృష్ణగిరి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ రాజేశ్వరి హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం ఆమె బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. జాబితా నుంచి తొలగించే ఓట్లకు సంబంధించి అన్ని ఆధారాలను పక్కాగా ఉంచుకోవాలన్నారు. కొత్తగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధిత దరఖాస్తులను తీసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలన్నారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు ఉంటాయని ప్రతి ఒక్కరు తమ గ్రామ పరిధిలోని అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. సీనియర్ అసిస్టెంట్ మనోహర్‌రావు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

కుల గణన పక్కాగా చేపట్టాలి

కృష్ణగిరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వేలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పక్కాగా చేపట్టే బాధ్యత సచివాలయ సిబ్బంది, వలంటీర్లపై ఉంటుందని ఈఓఆర్డీ మురళీమోహన్, సూపరింటెండెంట్ రామస్వామి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కులగణన సర్వేపై శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. డిసెంబర్ 10 నుంచి అన్ని సచివాలయాల పరిధిలో ఈ సర్వే చేపట్టాల్సి ఉంటుందన్నారు. సర్వేను పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. సర్వే విధానాన్ని ట్రైనర్లు హరిబాబు, జానకీబాయి క్షుణ్ణంగా వివరించారు.

అయ్యప్ప స్వామి విగ్రహ పత్రిష్ఠోత్సవాలు



విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

నందవరం: మండల కేంద్రంలో వినాయక, శబరి మల అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్య విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగింది. పురోహితులు కోటేకల్ పరమేశప్ప స్వామి ఆధ్వర్యంలో శిష్య బృందం (గురు స్వాములు) ఘనంగా ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. మూడు రోజుల నుంచి విగ్రహాలకు జల, ధాన్య, దీక్షహోమాలు, కూష్మాండ బలిదానం, ప్రాణ ప్రతిష్ఠాపన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బుధవారం ఉదయం వినాయక, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్య, నాగప్ప, నవగ్రహాలు, అభయ అంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి పురోహితులు విశేష పూజలు చేపట్టారు. అనంతరం స్వామికి భక్తులు, గ్రామస్తులు పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ప్రతి ఇంట్లో ఆడపచులకు చీర, జాకెట్ పెట్టి ఒడి బియ్యం పోసి దేవతామూర్తులను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

చిరుధాన్యాలకు ప్రోత్సాహం



మాట్లాడుతున్న సివిల్ సప్లయి మేనేజర్ షర్మిలమ్మ

ఆలూరు: రైతులు పండించిన జొన్నలు, కొర్రలు, రాగులు, సజ్జలు ఇతర చిరుధాన్యాలను కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ షర్మిలమ్మ పేర్కొన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఏడీఏ సునీత సమక్షంలో బుధవారం చిరుధాన్యాలు సాగుచేసిన రైతులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మాల్‌దండ్ రకం జొన్నలు క్వింటం రూ.3,200, హైటెక్ మహేంద్ర రకం రూ.3,100, కొర్రలు క్వింటాలుకు రూ.3,846 ప్రకారం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఆలూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో జొన్న పంట 260 హెక్టార్లు, 400 హెక్టార్లలో సజ్జ, 95 హెక్టార్లలో కొర్ర పంటలను రైతులు సాగు చేసినట్లు చెప్పారు. దిగుబడులను విక్రయించేందుకు రైతులు ఆర్బీకేల్లో నమోదు చేయించుకోవాలని ఏడీఏ సునీత తెలిపారు. ఏఓలు వెంకటేష్ గౌడు, మల్లికార్జున, సివిల్ సప్లయి డీటీ రఘురామిరెడ్డి, ఎంపీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు

ఎమ్మిగనూరురూరల్: 'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేద్దామని మండల ప్రత్యేకాధికారి విజయకుమార్, తహసీల్దార్ ఆంజనేయులు సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఫిజికల్ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో క్రీడాకారులను గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలన్నారు. గ్రామ, మండల, తాలుకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ స్థాయిలో చదువుకున్న, చదువుకోని వారైనా క్రీడల్లో ప్రావీణ్యం ఉంటే గుర్తించి పేర్లు నమోదు చేసి క్రీడల్లో పాల్గొనేలా చూడాలని చెప్పారు. క్రీడా మైదానాలు లేని గ్రామాల్లో దగ్గర్లో ఉండే క్రీడా మైదానాలను గుర్తించి ఆటపోటీలను నిర్వహించాలని ఆదేశించారు. క్రీడాకారుల గుర్తింపులో అలసత్వం వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ బంగారమ్మ, హౌసింగ్ డీఈ ప్రసాద్, ఎంఈఓ-2 మదుసూధన్‌రాజు, పీడీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

13 టీఎంసీలకు తగ్గిన నీటి నిల్వ

హొళగుంద: ఉమ్మడి జలాశయం, కర్ణాటక రాష్ట్రం హోస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర జలాశయంలో బుధవారం 13.621 టీఎంసీలకు నీటిమట్టం పడిపోయింది. డ్యాంలో నీటి చేరిక (ఇన్ ఫ్లో) అంతగా లేకపోవడం, కొన్ని నెలలుగా వివిధ కాలువలకు నీటిని వదులుతుండడంతో నిటి నిల్వ వేగంగా తగ్గుతోంది. బుధవారం 1593 అడుగుల వరకు నీరు ఉన్నాయి. డ్యాం నుంచి 5,467 క్యూసెక్కుల నీటిని వివిధ కాలువలకు వదులుతున్నారు. గతేడాది ఇదే సమయానికి 92 టీఎంసీల నీటితో జలాశయం కళకళలాడుతుండేది. ఇక ఎల్లెల్సీ ఆంధ్రాలో 250 కి.మీ వద్ద 771 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



మొలగవల్లిలో భూమిపూజ చేస్తున్న నాయకులు

ఆలూరు రూరల్: మండలంలోని మొలగవల్లి గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' ద్వారా విడుదలైన నిధులు రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిన్న ఈరన్న బుధవారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో గ్రామంలోని మారెమ్మ గుడి నుంచి వీరభద్రి ఇంటి వరకు, అలాగే భజన మందిరం నుంచి పెద్ద మసీదు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైస్ ఎంపీపీ శ్రీరాములు, సొసైటీ డైరెక్టర్ మారెప్ప, నాయకులు లక్ష్మిరెడ్డి, వెంకట్, రాముడు, కంది గోవిందు, రంగన్న, లక్ష్మినారాయణ, నెట్టప్ప, కిష్టప్ప, వెంకటేసులు, ఆదిల్ బాషా తదితరులు ఉన్నారు.